# కేటీఆర్ సభకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

### జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి

వరంగల్ /ఖిలావరంగల్, అక్టోబర్ 3: ఖిలావరంగల్ మైదానంలో ఈ నెల 6న నిర్వహించనున్న మంత్రి కేటీఆర్ సంక్షేమ సభకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖిలావరంగల్ సంక్షేమ సభ స్థలాన్ని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ భాషాతో కలిసి మేయర్


సంక్షేమ సభ స్థలంలో అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్న మేయర్ గుండు సుధారాణి

పరిశీలించారు. కేఎంసీలో హెలీప్యాడ్, ల్యాండ్రోమార్ట్, సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్, అలంకార్ జంక్షన్, హనుమకొండ బస్‌స్టేషన్, డైట్ కళాశాల, ప్రగతినగర్‌లో ఎస్‌టీపీ ప్రాంతాలతో పాటు ఖిలావరంగల్‌లో సభాస్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పర్యటన ముగిసే వరకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సంక్షేమ సభకు వచ్చే ప్రజల కోసం తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే విద్యుత్, శానిటేషన్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, మలేరియా తదితర విభాగాలకు చెందిన అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు కష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీపీ వెంకన్న, జీసీఎంహెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, డీసీపీ ప్రకాశ్ రెడ్డి, డీసీలు రవీందర్, కృష్ణారావు, ఈఈ లు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**ఖిలావరంగల్ మైదానం పోలీస్ కమిషనర్ పరిశీలన..**

ఖిలావరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలతో పాటు అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందించేందుకు ఈనెల 6న మంత్రి కేటీఆర్ రానున్నారు. దీనిలో భాగంగా ఖిలావరంగల్‌లో ఏర్పాటు చేసిన సంక్షేమ సభస్థలాన్ని పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. సభా ప్రాంగణం వద్ద చేపట్టాల్సిన బదో బస్తు, వాహన పార్కింగ్, మంత్రి సభాస్థలికి చేరుకునేందుకు ప్రయాణించే మార్గాలు, అలాగే బహిరంగ సభకు వచ్చే ప్రజలు చేరుకునే మార్గాలు, పార్కింగ్ స్థలాలపై అధికారులతో చర్చించారు. క్రైం డీసీ మురళీధర్, సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి, డీసీపీలు సంజీవ్, సురేశ్ కుమార్, వరంగల్, ట్రాఫిక్, క్రైం ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.


సభా స్థలంలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్

## 'గృహలక్ష్మి'తో పేదల సొంతింటి కల సాకారం


పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు

నర్సంపేట రూరల్, అక్టోబర్ 3 : 'గృహలక్ష్మి' పథకంతో నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని ముత్తోజిపేట గ్రామ సర్పంచ్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి తాళ్లపెల్లి రాంప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్తోజిపేటలో గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన పలు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కో-ఆప్షన్ మెంబర్ ఎండీ చాంద్‌పాషా, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోశాల లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాయిశెట్టి బుచ్చ య్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ యా కూబ్‌పాషా, మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండీ జాఫర్, మైనార్టీ నాయకులు ఎండీ బాబుమియా, ఎండీ అంజద్, ఎండీ ఎండీ అబ్దుల్లా, ఎండీ యాకూబ్‌పాషా, మహ్మద్ రజియా, మహ్మ ద్ రహీమొద్దీన్ ఉన్నారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా అనుముల సమత భర్త: రవి, నివాసం:పంతులుపల్లి గ్రా|| రుద్రగూడెం, మం|| నల్లబెల్లి, జిల్లా వరంగల్ రూరల్ గారు మార్టిగేజ్ లోను నిమిత్తం వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సంపేటలో సర్వేనెం. 112, వార్డ్ నెం.4, విస్తీర్ణం: 130 చ.గ.లలో నిర్మితమైన RCC గృహము నెం.4-198/A/1 గల దానిని CANFIN HOMES LTD వరంగల్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ అనుముల సమత గారు ఇట్టి ఇంటి ప్లాటును ములకపూరి సత్యవాణి, భర్త: సారయ్య ని|| బ్రహ్మణవాడ, వరంగల్ అర్బన్ జిల్లా గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1630/2019 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు విక్రయ దస్తావేజు నెం. 1492/2012 పోయినదని అనుముల సమత గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటు పై గాని/ తనఖా పెడుతున్న ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో CANFIN HOMES LTD వరంగల్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303,
శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

# నేడు బ్రిడ్జినిర్మాణ పనులకు శంకుస్థాపన..

- చిరకాల వాంఛ నెరవేర్చుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలకాలి
- చెన్నారావుపేట క్లస్టర్ పరిధిలో పంట నష్టం చెక్కుల పంపిణీ


సమావేశ స్థలాన్ని పరిశీలిస్తున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు

చెన్నారావుపేట, అక్టోబర్ 3 : చెన్నారావుపేట శివారులోని మున్నేరు వాగుపై రూ.18.70 కోట్లతో నిర్మించనున్న చెక్ డ్యాం, బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నేడు శంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట, ఖానాపూరం ప్రజలు, రైతుల చిరకాల కోరిక అయిన పాకాల వాగుపై బిడ్జి, చెక్‌డ్యాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలకాలన్నారు. అలాగే చెన్నారావుపేట మండల కేంద్రంలోని పాత సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని చెన్నారావుపేట క్లస్టర్ పరిధిలోని రైతులకు పంట నష్ట పరిహారం చెక్కులను అందజేస్తారని తెలిపారు. కాగా, గతంలో ముగ్గురు ఎన్నో ప్రభుత్వాలు మారినా చెన్నారావుపేట రైతుల గోస మారలేదని, దాదాపు ముగ్గురు వ్యక్తులు వాగు దాటుతూ తమ ప్రాణాలు కోల్పోయారని గుర్తుజేశారు. మాటిస్తే నెరవేర్చే నేత మన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను ఒప్పించి బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించారని చెప్పారు. అనంతరం బుధవారం నిర్వహించనున్న సభకోసం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రఫీ, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, మాసీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, రవి, సర్పంచ్ మల్లయ్య, మండల నాయకులు వెంకన్న, ఎంపీటీసీ శ్రీను, ప్రదీప్, వీరాసింగ్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Kazipet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Atees Sultana W/o Mohammed Feroz Khan Resident of H.No. 3-1-211, Kakatiya Colony, Hanamkonda, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 07 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

Open plot No.1 admeasuring 183.11 Sq.yds or 153.10 Sq.mts covered by Sy.No. 288/A of Chinthagattu Village, Hasanparthy Mandal, Warangal which is within the Greater Warangal Municipal Corporation and within the Registration District Warangal Urban and within the territorial Jurisdiction of Sub-Registrar Warangal Urban and bounded by Following East: Open land of M. Sambaiah, West: 15fts wide Road, North: 15fts wide Road, South: Plot No.2 of Vendor.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

# హామీని నిలబెట్టుకున్న మంత్రి కేటీఆర్

- ఏనుగల్లు చుట్టు పక్కల గిరిజన తండాలకు 12.65 కోట్ల నిధుల మంజూరు
- బుధవారం శంకుస్థాపన, ప్రారంబోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి
- ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అరూరి రమేశ్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌రావు రాక ..

పర్వతగిరి, అక్టోబర్ 3: మండలంలోని ఏనుగల్లు గ్రామానికి మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఈ మేరకు ఏనుగల్లు, మల్యా తండా, గుగులోత్ తం డా, తూర్పు తండాలకు రూ.12 కోట్ల, 64 లక్షల 70 వేల నిధులు మంజూరు చేసినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి.. కాగా, గత మార్చిలో మహిళా దినోత్సవం సందర్భంగా ఏనుగల్లులో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్ వచ్చారు. ఈ సందర్భంగా స్థానికుల విజ్ఞప్తి మేరకు చుట్టు ప్రక్కల గ్రామాల్లో తండాల్లో సమస్యల పరిష్కారం చేయాలని కోరగా.. తక్షణమే స్పందించిన మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అదే సభలో వెంటనే నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. కాగా, బుధవారం 4న ఆయా గ్రామాల్లో ముఖ్య అతిథులు ఎమ్మెల్యే అరూరి రమేశ్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌రావు చేతుల మీదుగా రోడ్డు పనులకు, మహిళా భవనానికి, డ్రైనేజీకి, మెటల్ రోడ్లు, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడానికి, తూర్పుతండా చెరువు కట్ట సుందరీకరణ పనులకు, గుగులోత్‌తండా, తూర్పుతండాలో జీపీ భవనాలు, హాస్పిటల్ బిల్డింగ్, స్కూల్ బిల్డింగ్, తూర్పుతండాలో సీసీరోడ్లు, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటికలను ప్రారంబోత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## స్కాలర్‌షిప్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలి

గిర్మాజీపేట, అక్టోబర్ 3: ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌నకు గతంలో ఎంపికైన, కొత్తగా స్కాలర్‌షిప్‌నకు పొందుటకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివే 9,10, ఇంటర్ మొదటి, రెండో సంవత్సర విద్యార్థులు తమ పేర్లను 'నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్'లో నమోదు చేసుకోవాలని డీఈవో వాసంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 31లోగా నమోదు చేసుకోవాలని సూచించారు.

## 24వ డివిజన్‌లో రూ.2 కోట్ల 86 లక్షల పనులు ప్రారంభం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 3: వరంగల్ 24వ డివిజన్‌లో రూ.2 కోట్ల 86 లక్షల అభివృద్ధి పనులను స్థానిక బీఆర్ఎస్ నాయకుడు ఏ శిరీష్ మంగళవారం ప్రా రంభించారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు సీహెచ్ కిరణ్‌కుమార్, మధన్, ముఖేశ్, రవి, సూపర్‌వైజర్ నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE III.ADDL.JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA**
**O.S.No. 323 of 2023**

Between:
1. Dasi Jayalaxmi
2. Dasi Sandhya Rani ...Plaintiffs

AND

1. The State of Telangana, rep. by District Collector, Hanumakonda District.
2. To whom so ever it may concern ...Defendants

To,
D2)
**TO WHOMSOEVER IT MAY CONCERN**

The above named plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs of Dasi Venkateshwarlu who died on 13-07-2021, before the Hon'ble Court against the above defendants. The Hon'ble Court posted the above suit on Dt:05-10-2023 for your appearance. Therefore you the above named defendant have any objection in declaring the plaintiffs as legal heirs of deceased Dasi Venkateshwarlu, by appearing before this Hon'ble Court on 05-10-2023 at 10:30 am, in person or through an advocate, to file your objections, failing which the Hon'ble deem that no one has objection to pass a decree infavour the plaintiffs to declare them as legal heirs of Dasi Venkateshwarlu.

(By the orders of the Hon'ble Court)

**Address:**
**G.SRIDHAR REDDY**, Advocate
H.No.2-12-285, Ku 2ND Gate,
Hanumakonda City & District.
Mobile: 9989766837

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Gandu Narayana, S/o. Srihari, Age: 51 years, Occ: Business, R/o: H.No. 2-9-21/1, Vikas Nagar, N.G.O's colony, Warangal city and dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

All that vacant land to an extent of 555.00 Square yards its equivalent to an extent of 464.03 Square meters, out of Survey number 823 (New), devoid of any structure thereon, within the boundaries bounded on:
East: 30' wide Road
West: Land of T. Ratnam
North: Land of Manohar Rao
South: Vacant of Manohar Rao
Is situated Waddepally village Hanamakonda mandal and dist
Date: 03-10-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
# 20-237, Vidyanagar, Huzurabad. Cell No. 94403 69866

**SRI KAKATIYA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**
(Approved by PCI, New Delhi, Affiliated to Kakatiya University)
Near Waddepally Filterbed, Unikicherla Road, Hanumakonda, (TS) – 506 370
Cell No. 9246895795, 9246895797 Email : skipswarangal@gmail.com

**NOTIFICATION FOR B – CATEGORY ADMISSIONS INTO B.PHARMACY AND M.PHARMACY FOR THE ACADEMIC YEAR 2023-2024**

| Course | Branch | Total Intake | Category "B" Seats | EAMCET Code / PGECET Code |
|---|---|---|---|---|
| B.Pharmacy | B.Pharmacy | 100 | 30 | SKIH |
| M.Pharmacy | 1. Pharmaceutics | 15 | 04 | SKIH1 |
| | 2. Pharmaceutical Analysis | 15 | 04 | SKIH1 |
| | 3. Industrial Pharmacy | 15 | 04 | SKIH1 |
| | 4. Regulatory Affairs | 15 | 04 | SKIH1 |

Applications are to be submitted on or before 06.10.2023. The admissions are made as per rules Govt. of Telangana & KU.

Sd./- Secretary & Correspondent